# పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి.. ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పంచాయతీల్లో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.మండలం లోని కరేడు పంచాయతీలో రూ 6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సి.సి డ్రైన్ పనులకు ఆయన అధికారులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి అదృష్టమని, 75 ఏళ్ల వయస్సులో కూడా పరిశ్రమలు తీసుకురావడానికి, యువతకు అవకాశాలు సృష్టించడానికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీల్లో ఎటువంటి మౌలిక వసతులు కల్పించలేదు. పంచాయతీ నిధులను కూడా దుర్వినియోగం చేసి దారి మళ్లించిన నాయకుడు జగన్ రెడ్డి అని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు.

ముందుగా ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘన సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో కరేడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆదాము, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీను, బాలమురళి, రాంబాబు రమణ, వెంకట్రావు వెంకట్రామిరెడ్డి, రేగలగడ్డ తేజ కన్నా ప్రసాద్, పామంజి రామదాసు , కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డును వేశారా.. మట్టి కుప్పను తొలగించడం మరిచారు..



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణములోని చాకలి కుంట నుంచి అనంతసాగరం వెళ్లే రహా ధారిని పంచాయతీరాజ్ శాఖ రోడ్డును ఏర్పాటు చేశారు. ఇక్కడ రోడ్డు కూడలిఉండటం వలన పామూరు రోడ్డు, కందుకూరు పట్టణం, విప్ప గుంట తదితర ప్రాంతాలకు ప్రతినిత్యం పదుల సంఖ్యలో వివిధ పనుల నిమిత్తం వాహనాలు రాకపోకలు చేస్తూ ఉంటాయి. వాహనాలు రాకపోకలు చేసే సమయంలో ఎదురుగా వాహనాలు వస్తే మార్జిన్ ఇవ్వడానికి వాహన చోదకులు నానా అగచాట్లు పడుతున్నారు. రాత్రి వేళలలో వాహనాలు రాకపోకలు చేసే సమయంలో మట్టి కుప్ప కనబడక ప్రమాదాలు జరిగి గాయాలైన సంఘటనలు అనేకము ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాలు రాకపోకలు చేయడానికి మట్టి కుప్పను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారి ధర్మధ్వజాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,మండలం లోని రుద్రకోటలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారంహాజరయ్యారు.ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న ఆయన ను ట్రస్టు సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.

అయ్యప్ప స్వామి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించి, కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే గారిని ఘన సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.స్వామి భక్తుడు మూలంరెడ్డి కామేశ్వర్ రెడ్డి విరాళంతో ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి ధర్మధ్వజమును ఆయనచేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, నాయకులు, గ్రామస్థులతో కలిసి ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం నూతన గోశాల నిర్మాణ పనులను పరిశీలించి, అవసరమైన మార్గనిర్దేశం చేశారు.ఆలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో సమావేశమైన ఆయన పలు సూచనలను చేస్తూ, అభివృద్ధి పనులకు కావాల్సిన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి



కోసం ఆయన వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయలు విరాళం అందించారని, ఆ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం కొనసాగుతున్నదని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ఆయనకు ట్రస్టు సభ్యులు ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు ఉన్నతమైనవి.. చావా శ్రీనివాసులు (ప్రధాన ఉపాధ్యాయులు)



పామూరు, నవంబర్ 24, క్రైం కౌంటర్ మారకొండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ ఇటీవల జరిగిన బదిలీలలో వేరు వేరు పాఠశాలలకు బదిలీ కాబడిన అయిదుగురు ఉపాధ్యాయులను సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాటశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలకు వారు సేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. భాస్కరరెడ్డి, ఎస్. చైతన్య, వి. రమేష్ బాబు, దివ్యభారతి, షేక్ రంజానుబి , వి. జానకి జ్యోష్ణ, ఏ సుమన్ సి. ఆర్.పి నీలవేణి సన్మాన గ్రహీతలు అట్లా వెంకటేశ్వర్లు, జి. మోహనరావు, పి. శ్రీనివాసులు, డి. శ్రీలక్ష్మి, ఎమ్. విజయ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ,పాత నాయకులు అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలోని పామూరు రోడ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమ వారం సాయంత్రం మోచర్ల పంచాయతీలోని తెట్టు ఎస్టీ కాలనీకి చెందిన 50 కుటుంబాల వారు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

ముందుగా పార్టీలో చేరిన వారందరికీ పసుపు కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని పాత కొత్త నాయకులందరూ కలిసి పార్టీ బలోపేతాని కృషి చేయాలని పార్టీలో చేరిన నాయకులకు సూచించారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, 75 సంవత్సరాల వయసులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, అదేవిధంగా కందుకూరు నియోజకవర్గానికి భారీ మొత్తంలో నిధులు విడుదల చేస్తూ కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడపడానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి గకు ధన్యవాదాలను తెలియజేశారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎం ఎల్ ఏ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని, పార్టీలో అందరినీ కలుపుకుపోతూ పార్టీ బలోపేతాని కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

పార్టీలో చేరిన కుటుంబాలు కన్నెగంటి చిన్నబ్బాయి, చేవూరి చెంచయ్య, పొట్లూరి సుబ్బయ్య, మానికల శివకృష్ణ కన్నెగంటి శ్రీనివాసులు, చలంచర్ల శివ, పొన్నాడి యానాది, పొన్నాడి రవణమ్మ కందుకూరి నరసమ్మ, కన్నెగంటి ఏడుకొండలు, గోచిపాతల ప్రసాదరావు, గోచిపాతల శ్రీహరి మరియు ఇతర కుటుంబాల వారు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దసాని శ్రీనివాసులు, గొత్తుల వెంకటరావు, గోచిపాతల కోటేశ్వరరావు, మద్దసాని వెంకటేశ్వర్లు, జాలరామయ్య కన్నెగంటి చిన్నబ్బులు పెద్దబాబు షేక్, తలకాయల శేషయ్య, సుదర్శి నాగేశ్వరరావు, సురేష్, మద్దసాని సాయి పాల్గొన్నారు.

# మిత్రుని పేరుతో పాఠశాలకు ప్రింటర్, టేబుల్ బహుకరణ .. అరియారం రాము




పామూరు, నవంబర్ 24, క్రైం కౌంటర్ పామూరు ప్రాంతానికి చెందిన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త కీర్తిశేషులు నటుకుల వినోద్ కుమార్ జయంతి సందర్భంగా, ఆయన స్మరణకు గుర్తుగా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం వినోద్ కుమార్ మిత్రుడైన అరియారం రాము పామూరు మండలంలోని లక్ష్మీనరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.25,000 విలువ గల ప్రింటర్, టేబుల్‌ను తన తండ్రి అరియారం తిరుపతయ్య చేతుల మీదుగా బహుకరించారు.ఈ సందర్భంగా అరియారం తిరుపతయ్య మాట్లాడుతూ, “తన పెద్ద కుమారుడు రాము తన మిత్రుడు వినోద్ కరోనా సమయంలో మరణించడంతో అప్పటి నుండి వినోద్ జయంతి రోజున ప్రతి సంవత్సరం ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేటా తిరుపతి రెడ్డి, తిరుపతయ్య కుటుంబ సభ్యులు, స్నేహితులు, సోషల్ ఉపాధ్యాయులు ఖాజా హుస్సేన్, ఖాదర్ వళి, అదే పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఇషాక్ గార్లు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొని రాము కుటుంబానికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేట. తిరుపతిరెడ్డి మరియు స్టాఫ్ పాఠశాల కు ప్రింటర్, టేబుల్ అందించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అరియారం. తిరుపతయ్య గారి కుటుంబ సభ్యులైన రాము, సురేష్, అనిల్ లను అభినందించారు.

# భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు..

## మాలపాటి వెంకటేశ్వర రెడ్డి, ఇర్రి కోటిరెడ్డి



పామూరు, నవంబర్ 24, క్రైం కౌంటర్ పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం మాలపాటి వెంకటేశ్వర రెడ్డి దంపతులు, ఇర్రి కోటిరెడ్డి దంపతులు అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, వెంకటేశ్వర స్వాములకు, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి వేదమంత్రాలతో



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని ఉభయ దాతలకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకట రాజ , కావిటి సుబ్బయ్య మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 24వ వారి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏ ఎమ్ సి చైర్మన్ యారవ రమ శ్రీనివాస్ ,మాల ధారణ స్వాములందరు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

